డైనమిక్
# జనం వాయిస్
RNI NO: TGTEL/26/A0383
తెలుగు దినపత్రిక
DYNAMIC JANAMVOICE
WWW.JANAMVOICE.COM
HYDERABAD RANGAREDDY KARIMNAGAR KHAMMAM WARANGAL ADILABAD NIZAMABAD NALGONDA MEDAK MAHABOOBNAGAR

విలేకరులు కావలెను..
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనాత్మకమైన వార్త కథనాలతో వెలువడుతున్న డైనమిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక కు విలేకరులు కావలెను.అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత... కొత్త వారికి అవకాశం..
సంప్రదించండి: 8121158069

పెద్దపల్లి Peddapalli | శనివారం Saturday | 28-02-2026 28-02-2026 | సంపుటి: 01 Volume: 01 | సంచిక: 41 Issue: 41 | పేజీలు: 08 Pages: 08 | వెల :02/- Cost :02/-

# తెలంగాణ చైతన్యం ఏమైంది.?



## మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్.

బరిగేసి కొట్లాడే సమాజం ఎందుకు నిర్వీర్యం అవుతుంది.
చట్టం కూడా ఉన్నవాడి చుట్టంలా మారింది..ఇది సమాజానికి మంచిది కాదు.
పేదవాడికి న్యాయం మీద నమ్మకం పోయింది.
రాబోయేకాలంలో.. బీసీలలో ఐక్యత పెరగాలి జాతిని కదిలించాలి.
అదరినీ కలుపుకొని పోయి సమాజాన్ని నడిపించాలి.
మాది మాకు కావాలని అడుగుతున్నాం తప్ప..మీది మాకు కావాలని అడగడం లేదు ?

**జనం వాయిస్, హైదరాబాద్ ఫిబ్రవరి 27:**

తెలంగాణ చైతన్యం ఏమైంది ? ..బరిగేసి కొట్లాడే సమాజం ఎందుకు నిర్వీర్యం అవుతుంది.చట్టం కూడా ఉన్నవాడి చుట్టంలా మారింది..ఇది సమాజానికి మంచిది కాదు. పేదవాడికి న్యాయం మీద నమ్మకం పోయింది. రాబోయేకాలంలో.. బీసీలలో ఐక్యత పెరగాలిడ జాతిని కదిలించాలి. అదరినీ కలుపుకొని పోయి సమాజాన్ని నడిపించాలి. మాది మాకు కావాలని అడుగుతున్నాం తప్ప.. మీది మాకు కావాలని అడగడం లేదు ? మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ ప్రశ్నించారు.ఇందిరా పార్క్ వద్ద బిసి ల ధర్నాలో పాల్గొని ప్రసంగించారు.బీసీ ఉద్యమాలు, చేస్తున్న సామాజిక చైతన్యం ఒకణ్ణి గద్దె దింపి ఇంకొకణ్ణి ఎక్కించడానికి పనికి వస్తున్నాయి తప్ప మన ఆశయం నెరవేరడం లేదు. ఇంత జనాభా ఉన్న బీసీలు ఒకనికి దరఖాస్తు ఇచ్చుడు ఎందుకు ? బుచ్చగాళ్ల లెక్క అడుక్కోవడం ఎందుకు ? నీ రాజ్యం నువ్వు ఏలుకో అనే నినాదం వచ్చింది. ఎక్కడ ఉన్నా నా తపన ఈ వర్గాలకు మేలు జరగాలనే. కేంద్రంలో కూడా ఒక బీసీ మంత్రిత్వ శాఖ రావాలన్నారు.. చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలి. బీసీల ఉద్యమానికి నా పూర్తి సంఘీభావం. ఎన్నికల్లో డబ్బులున్నోడికే టికెట్ ఇస్తాం అనడం దురదృష్టం. బీసీల బడ్జెట్ లెక్కలు అన్నీ చిరంజీవి గారు చెప్పారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మన జీవితాలు మాత్రం మారడం లేదు. ర్పొరేషన్లు ఏర్పాటు చేస్తేనే సంబరపడ్డాం.. పూలువేశాం, పాలాభిశేకాలు చేశాం కానీ పాలు వేస్ట్ అయ్యాయి, పూలు వేస్ట్ అయ్యాయి. బడ్జెట్ కేటాయించగానే హారతులు పట్టాము.. కానీ కార్పొరేషన్లకు ఐదు పైసలు కూడా ఖర్చు చేయలేదు. నోరులేని కులాలకు ఖర్చు చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు.. సంక్షేమం చేయకుండా మొండి చెయ్యి చూపించారు. మన ఉద్యమాలు, మనం చేస్తున్న సామాజిక చైతన్యం ఒకణ్ణి గద్దె దింపి ఇంకొకణ్ణి ఎక్కించడానికి పనికి వస్తున్నాయి తప్ప మన ఆశయం నెరవేరడం - మిగతా 2 లో...

# ఇది ప్రభుత్వం కాదు.

రియల్ ఎస్టేట్ కంపెనీ.
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం.



2

# మోడీని కిలిసిన విజయ్ దేవరకొండ దంపతులు



2

**జనం వాయిస్, డెస్క్:**

రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో టాలీవుడ్ యాక్టర్లు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహం - మిగతా 2 లో...



# నేను కడిగిన ముత్యం

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత.
- న్యాయవ్యవస్థపై నమ్మకం నిలబడింది.

2

# శాంతి, అభివృద్ధి మార్గం రాష్ట్రానికి అవసరం

- మావోయిస్టు కీలక నేతల లొంగుబాటు.
- అసెంబ్లీలో ప్రకటన చేస్తాం: సీఎం రేవంత్.
- సచివాలయంలో మాజీ అగ్రనేతల భేటీ.
- జనజీవన స్రవంతిలోకి రావాలని సీఎం సూచన.
- తుపాకీ సిద్ధాంతం నడవదన్న దేవ్‌జీ వ్యాఖ్య.



2

# సీఎం రేవంత్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

హామీల అమలుపై తీవ్ర విమర్శలు.
రైతు భరోసా నిధుల విడుదలకు డిమాండ్.
నిధులు జమ చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన హెచ్చరిక.



2



# చంద్రబాబు తో భేటీ

క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ.
వివాహ కార్యక్రమానికి ఆహ్వానం.

2

# క్లీన్ చిట్ కాదు

సాక్ష్యాలు లేవని మాత్రమే కోర్టు వ్యాఖ్య: అరవింద్.
క్లీన్ చిట్ కాదన్న బీజేపీ నేత.
బీజేపీ రాజకీయ డ్రామా: జగ్గారెడ్డి.



# తెలంగాణ చైతన్యం ఏమైంది.?

- మొదటిపేజీ తరువాయి...

లేదు. అంతిమ లక్ష్యం చేరుకోవడం లేదు. ఇంత జనాభా ఉన్న బీసీలు ఒకనికి దరఖాస్తు ఇచ్చుడు ఎందుకు ? బుచ్చగాళ్ల లెక్క అడుక్కోవడం ఎందుకు ? నీ రాజ్యం నువ్వు ఏలుకో అనే నినాదం వచ్చింది. అందుకోసం ప్రయత్నం మొదలైంది. మనకు మద్దతుగా ఆయన రాకపాయే.. ఈయన రాకపాయే అని అనుకుంటున్నారు.. కింద పొగపెడితే అందరూ వస్తారన్నారు..శశభిషలు లేవు. లెఫ్ట్ ఉన్నా, రైట్ ఉన్నా కొట్లాట మాత్రం ఆగదు. న్యాయం ధర్మం ప్రజాస్వామ్యం మన వాటా కోసం బరిగీసి కొట్లాడే బిడ్డలకు నా సంపూర్ణ మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు.. రాజ్యం ఎవరి చేతిలో ఉంటే వాడికే ఊడిగం చేస్తుందని అంబేద్కర్ గారు చెప్పారు. వడ్డించేవాడు మనవాడు కాకపోతే ఎక్కడ కూర్చున్నా ఏమీ రాదు. ప్రభుత్వం ఉన్నది పేదలకోసం. సమస్త సంపద సమస్త ప్రజల అవసరాలు తీర్చాలనేది రాజ్యాంగ స్ఫూర్తి. కానీ అది అమలుకావడం లేదు. అంబేద్కర్ గారి కలలు నిజం కాలేదు. మనం ఎవరికీ వ్యతిరేకం కాదు.రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన చేస్తున్న వారి మీదనే మన వ్యతిరేకత అన్నారు.. మన ఉద్యమంలో మాట్లాడే భాష, వ్యవహరిస్తున్న తీరువల్ల మనకు జరిగే ప్రయోజనం ఎంతో తెలియదు కానీ.. మనవల్ల వాళ్లు ఐక్యం అవుతున్నారు. సమాజాన్ని మెప్పించే పని జరగాలి తప్ప సమాజం నుండి వేరుపడేలా మన భాష ఉండకూడదు. ఈకాలంలో కూడా కుమ్మెరలో జరిగిన సంఘటన సభ్యసమాజాన్ని తలదించుకొనేలా చేస్తున్నాయి. ఇలాంటివి ప్రజాస్వామ్యానికే దురదృష్టకర మన్నారు.

# శాంతి, అభివృద్ధి మార్గం రాష్ట్రానికి అవసరం

జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 27:

మావోయిస్టు కీలక నేతల లొంగుబాటుపై అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వెల్లడించారు. మావోయిస్టు మాజీ అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్నలు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి చర్చలు జరిపారు. భేటీ అనంతరం సీఎం మాట్లాడుతూ జనజీవన స్రవంతిలోకి వచ్చిన తర్వాత చట్టపరిధిలో ఏ పని చేసినా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అయితే చట్టాలను



ఉల్లంఘిస్తే ప్రభుత్వం తన విధిని నిర్వర్తిస్తుందని స్పష్టం చేశారు. శాంతి, అభివృద్ధి మార్గమే రాష్ట్రానికి అవసరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో సమావేశం అనంతరం మాజీ మావోయిస్టు దేవ్‌జీ కీలక వ్యాఖ్యలు చేశారు. రివార్డు పాలసీని కోటి రూపాయలకు పెంచాలని కోరినట్లు తెలిపారు. తమకు ఐదెకరాల భూమి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినప్పటికీ, అది సాధ్యం కాదని సీఎం చెప్పారని వెల్లడించారు. అయితే ఇల్లు, ఉద్యోగం, జీవనభృతిపై హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతితో జైళ్లలో ఉన్న మావోయిస్టులను కలిసి, లొంగుబాట్లపై ప్రజలకు బహిరంగ లేఖ రాయాలని నిర్ణయించుకున్నట్లు దేవ్‌జీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో తుపాకీ సిద్ధాంతం నడవదని ప్రజలకు వివరించేందుకు సిద్ధమని అన్నారు. రాష్ట్రంలో శాంతి స్థాపనకు ఇది కీలక పరిణామంగా భావిస్తున్నారు.

# సీఎం రేవంత్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 27:

తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బహిరంగ లేఖ రాశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి, ఆ తరువాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ఫిబ్రవరి 4న మిర్యాలగూడలో ముఖ్యమంత్రి ప్రకటించారని, అయితే ఇప్పటి వరకు నిధులు జమ కాలేదని నిలదీశారు. లక్షలాది మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా నిధులను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరుతూ, ఆలస్యం చేస్తే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం మాట తప్పితే రైతుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అలాగే పేదల ఇళ్ల కూల్చివేతల విషయంలో ప్రభుత్వం ఉత్సాహం చూపుతోందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి ఆరోపణలపై విచారణ



జరిపించే ధైర్యం ప్రభుత్వానికి లేదని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# ఇది ప్రభుత్వం కాదు.

జనం వాయిస్, ఖమ్మం ఫిబ్రవరి 27:

జిల్లాలోని భూదాన్ భూముల్లో ఇండ్లపైకి బుల్డోజర్లు పంపించి కూల్చివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వెయ్యి కోట్ల రూపాయలను గాంధీ కుటుంబానికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి ప్రామిస్ చేశాడని.. అందుకే పేదల ఇళ్లు కూల్చి, భూములు అమ్మి డబ్బులు రెడీ చేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. పేదల ఇండ్లు కూలగొడుతూ.. హైదరాబాద్‌లో తన రెండో ప్యాలెస్ కట్టుకుంటున్నాడని విమర్శించారు. పేదల ఇండ్లు పెకిలించి వేస్తూ.. మరో పక్క తన కోటకు గోడలు కట్టడానికే కేవలం తొమ్మిది కోట్లు ఖర్చు చేస్తున్నాడని ముఖ్యమంత్రిపై కేటీఆర్ మండిపడ్డారు. భట్టి విక్రమార్క మూడో ఇంటిని కట్టుకుంటున్నాడని.. పొంగులేటి పదో కంపెనీ పెట్టి కమీషన్లు వెనకేసుకుంటున్నాని విమర్శించారు. పేదల జీవితాలను మాత్రం రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వం కాదు, రియల్ ఎస్టేట్ కంపెనీ.. వీళ్ళు మంత్రులు కాదు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అని విమర్శించారు.

# చంద్రబాబు తో భేటీ

జనం వాయిస్, అమరావతి, ఫిబ్రవరి 27:

తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు మంత్రి శ్రీధర్ బాబు ఇవాళ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మార్చి 5న హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు చిరంజీవి సూర్య విక్రమాదిత్య వివాహ కార్యక్రమానికి హాజరుకావాలని భట్టి విక్రమార్క ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని చంద్రబాబు నాయుడు సాదరంగా స్వీకరించినట్లు సమాచారం. ఈ భేటీ రెండు తెలుగు రాష్ట్రాల నాయకుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను ప్రతిబింబించిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. వ్యక్తిగత వేడుకలకు పరస్పరం ఆహ్వానించుకోవడం ద్వారా సౌహార్ద వాతావరణం కొనసాగుతుందని విశ్లేషిస్తున్నారు. రాష్ట్రాల మధ్య పరిపాలన, అభివృద్ధి అంశాలపై



కూడా సానుకూల వాతావరణం నెలకొనాలని ఈ సమావేశం సూచనగా భావిస్తున్నారు. ఇద్దరు నాయకులు కొంతసేపు అనౌపచారికంగా చర్చలు జరిపినట్లు సమాచారం.

# మోడీని కిలిసిన విజయ్ దేవరకొండ దంపతులు

- మొదటిపేజీ తరువాయి...

అంగరంగ వైభవంగా జరిగింది. వివాహ బంధంలోకి అడుగుపెట్టడానికి ముందే ఈ జంట ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇన్నాళ్లూ గోప్యంగా ఉన్న ఈ భేటీకి సంబంధించిన ఫోటోలను తాజాగా విజయ్ టీమ్ విడుదల చేయడంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ప్రధాని మోదీని కలిసి ఆశీస్సులు తీసుకోవడంతో పాటు మార్చి 4న హైదరాబాద్ లో జరగనున్న తమ వెడ్డింగ్ రిసెప్షన్ కు ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రధాని నూతన దంపతులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేను కడిగిన ముత్యం

జనం వాయిస్, హైదరాబాద్:



ఢిల్లీ లిక్కర్ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఊరట కలిగింది. రౌస్ అవెన్యూ కోర్టు ఆమెకు క్లిన్ చిట్ ఇచ్చింది. సిబిఐ నమోదు చేసిన అభియోగాలు కొట్టివేసింది. దాంతో కవితతో పాటు 23 మందికి ఊరట కలిగింది. లిక్కర్ కేసులో ఊరట పొందిన వారిలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్,ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా వున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ మార్చి 15 న కవితను అరెస్టు చేసింది. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏప్రిల్ 11 న కవితను అరెస్టు చేసినట్లు సిబిఐ ప్రకటించింది. కవిత దాదాపు ఐదు నెలల పాటు జైల్లో ఉన్నారు. కవిత మాట్లాడుతూ రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. ఈ కేసు వల్ల నేను నా కుటుంబం దాదాపు ఐదన్నర నెలలపాటు క్షోభ అనుభవించామని అన్నారు. కష్ట సమయంలో నాకు అండగా ఉన్న అందరికీ ధన్యవాదాలు. ఈ తీర్పు తో మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను. కోర్టు తీర్పు రాకుండానే కొందరు నాపైన అనుచితంగా మాట్లాడారు. కడిగిన ముత్యం లాగా బయటికి వస్తానని గతంలోనే అనేక సార్లు చెప్పాను. అదేవిధంగా ఈరోజు బయటికి వచ్చాను. తెలంగాణ ప్రజలకు మొదటి నుంచి ఈ కేసులో నా పాత్ర లేదని చెప్పాను. న్యాయవ్యవస్థ పై పెట్టుకున్న నమ్మకం నిలబడిందని అన్నారు.

# క్లీన్ చిట్ కాదు

జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 27:

ఢిల్లీ మద్యం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఊరట లభించడంపై రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా సహా పలువురిపై నమోదైన సీబీఐ కేసును కోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందిస్తూ, కోర్టు సాక్ష్యాలు లేవని మాత్రమే పేర్కొనిందని, కానీ క్లీన్ చిట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. కవిత ఆరోపిస్తున్నట్లుగా బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కాదని పేర్కొన్నారు. రాజకీయాల్లో అనేక వ్యాఖ్యలు వస్తుంటాయని, వాటన్నింటికీ స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. ఇక తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూడా ఈ అంశంపై స్పందించారు. ఇది బీజేపీ రాజకీయ డ్రామా అని విమర్శించారు. అవసరమైతే ఒకలా, అవసరం తీరాక మరోలా బీజేపీ వ్యవహరిస్తుందని ఆరోపించారు. శత్రువు మిత్రుడు కావొచ్చు, మిత్రుడు శత్రువు కావొచ్చని వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కేసు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో మాటల యుద్ధం మరింత ముదురుతోంది.



# ఉద్యోగుల సమస్యలపై ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క భేటీ

జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 27:



ప్రజాభవన్‌లో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వివిధ ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, పరిపాలనా అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం, కోటి రూపాయల ప్రమాద బీమా, సహజ మరణానికి రూ.10 లక్షల బీమా వంటి పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని వెల్లడించారు. విద్యా విధాన పరిషత్తు ఉద్యోగులను 010 పద్ధతి కిందికి తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా పనిచేయడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 1.02 కోట్ల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను సమర్థంగా అమలు చేయడంలో ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని భట్టి విక్రమార్క సూచించారు.

RNI NO:TGTEL/26/A0383
డైనమిక్ జనం వాయిస్
తెలుగు దినపత్రిక WWW.JANAMVOICE.COM

# ఎడిటోరియల్

## వృద్ధుల సంరక్షణపై బాధ్యత తగ్గుతోందా?

**వలసలు, ఉద్యోగ ఒత్తిళ్లు, అనుబంధాలపై ప్రభావం.**
**వృద్ధాశ్రమాల పెరుగుదల సమాజానికి హెచ్చరికనా?.**
**విలువలు, విధానాలు సమగ్ర దృష్టి అవసరం.**

*మన సంస్కృతిలో వృద్ధులు కుటుంబానికి ఆధారస్తంభాలు. వారి అనుభవం, జ్ఞానం, మార్గదర్శనం తరతరాలకు దిక్సూచిగా నిలిచాయి. ఒకప్పుడు సంయుక్త కుటుంబ వ్యవస్థలో తల్లిదండ్రులు, ముత్తాతలు, మనవళ్లు ఒకే గూటిలో జీవించేవారు. సంరక్షణ సహజమైన బాధ్యతగా భావించబడేది. కానీ కాలానుగుణ మార్పులతో కుటుంబ వ్యవస్థ రూపు మార్చుకుంది. అణుకుటుంబాలు పెరిగాయి. జీవనశైలి వేగవంతమైంది. ఈ పరిణామాలు వృద్ధుల సంరక్షణపై ప్రభావం చూపుతున్నాయా అన్న ప్రశ్న సమాజాన్ని ఆలోచింపజేస్తోంది. ఉద్యోగాల కోసం వలసలు పెరగడం ప్రధాన కారణం. యువత మెరుగైన ఉపాధి కోసం నగరాలకు, విదేశాలకు వెళ్తోంది. తల్లిదండ్రులు స్వగ్రామాల్లో లేదా పాత నివాసాల్లో ఒంటరిగా మిగులుతున్నారు. ఆర్థిక సహాయం అందించినా భావోద్వేగ మద్దతు లోపిస్తోంది. సంరక్షణ అనేది కేవలం ఆర్థిక భద్రత కాదు; సాన్నిహిత్యం, సంభాషణ, సహచర్యం కూడా అవసరం. ఒంటరితనం వృద్ధుల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.*

*అణుకుటుంబాల పెరుగుదలతో జీవన విధానం మారింది. ఉద్యోగ ఒత్తిళ్లు, సమయాభావం, పోటీ వాతావరణం కుటుంబ సభ్యుల మధ్య గడిపే సమయాన్ని తగ్గిస్తున్నాయి. వృద్ధులకు అవసరమైన శ్రద్ధ, ఆరోగ్య పర్యవేక్షణ, భావోద్వేగ మద్దతు కొరతగా మారుతున్నాయి. కుటుంబ విలువలు క్రమంగా బలహీనమవుతున్నాయా అన్న సందేహం వ్యక్తమవుతోంది. వృద్ధాశ్రమాల సంఖ్య పెరుగుతోంది. కొందరికి అవి అవసరమైన ప్రత్యామ్నాయాలు కావచ్చు. ఆరోగ్య సమస్యలు, ప్రత్యేక సంరక్షణ అవసరం ఉన్నప్పుడు వృద్ధాశ్రమాలు సహాయకంగా ఉంటాయి. కానీ కుటుంబాల్లో సంరక్షణ తగ్గుతోందన్న సంకేతంగా కూడా దీనిని చూడాలి. వృద్ధులను కుటుంబం నుంచి దూరం చేయడం ఒక సామాజిక సమస్యగా మారకూడదు.*

*మానసిక ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయి. ఒంటరితనం, నిరాశ, నిర్లక్ష్య భావన వృద్ధుల్లో ఆందోళన కలిగిస్తోంది. సమాజంలో గౌరవం తగ్గుతోందన్న భావన వారిని బాధిస్తోంది. వృద్ధుల పట్ల సున్నితత్వం అవసరం. వారి అనుభవాన్ని గౌరవించడం సమాజ బాధ్యత. ఇది పూర్తిగా ప్రతికూల దృశ్యమేనని అనుకోవడం సరైంది కాదు. అనేక కుటుంబాలు ఇప్పటికీ వృద్ధుల సంరక్షణను తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నాయి. ఆరోగ్య బీమా, వైద్య సదుపాయాలు, పెన్షన్ పథకాలు వంటి అంశాల్లో పురోగతి కనిపిస్తోంది. కానీ భావోద్వేగ అనుబంధం తగ్గకూడదు. సంభాషణకు ప్రాధాన్యం ఇవ్వాలి. కుటుంబ సమయాన్ని కేటాయించాలి.*

*ప్రభుత్వ విధానాలు కూడా కీలకం. వృద్ధుల సంక్షేమ పథకాలు, ఆరోగ్య సేవలు, సామాజిక భద్రతా చర్యలు బలోపేతం చేయాలి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వృద్ధులకు అనుకూల వాతావరణం కల్పించాలి. వృద్ధుల కోసం దిన సంరక్షణ కేంద్రాలు, సామాజిక కార్యక్రమాలు పెంచాలి. సాంకేతిక పరిజ్ఞానం కూడా వృద్ధుల జీవితంలో సానుకూల మార్పు తీసుకురాగలదు. దూర ప్రాంతాల్లో ఉన్న పిల్లలు తల్లిదండ్రులతో తరచుగా మాట్లాడేందుకు వేదికలు ఉన్నాయి. కానీ సాంకేతిక సంబంధం ప్రత్యక్ష అనుబంధాన్ని భర్తీ చేయలేదన్న విషయం గుర్తుంచుకోవాలి.*

*మొత్తంగా వృద్ధుల సంరక్షణ ఒక కుటుంబ విలువ మాత్రమే కాదు; ఒక సామాజిక బాధ్యత. ఆధునిక జీవనశైలిలో మార్పులు వచ్చినా అనుబంధాలు కోల్పోవద్దు. వృద్ధుల అనుభవం సమాజానికి ఆస్తి. వారి సంరక్షణను భారంగా కాకుండా కృతజ్ఞతగా చూడాలి. కుటుంబాలు, సమాజం, ప్రభుత్వం కలిసి ముందుకు సాగితేనే వృద్ధుల జీవితం గౌరవప్రదంగా, సురక్షితంగా ఉంటుంది. ఉద్యోగాల కోసం వలసలు పెరగడం ప్రధాన కారణాల్లో ఒకటి. యువత ఉపాధి అవకాశాల కోసం నగరాలకు, విదేశాలకు వెళ్తోంది. ఫలితంగా తల్లిదండ్రులు గ్రామాల్లో లేదా పాత నివాసాల్లో ఒంటరిగా మిగులుతున్నారు. ఆర్థికంగా సహాయం అందుతున్నా, భావోద్వేగ పరమైన ఖాళీ పెరుగుతోంది. సంరక్షణ కేవలం డబ్బుతో పూర్తికాదని ఈ పరిస్థితి గుర్తు చేస్తోంది.*

*అణుకుటుంబాల పెరుగుదలతో జీవనశైలి మారింది. పనిభారం, సమయాభావం, పోటీ వాతావరణఝ్రీశ్రీ ఇవి కుటుంబ సభ్యుల మధ్య గడిపే సమయాన్ని తగ్గిస్తున్నాయి. వృద్ధులకు అవసరమైన శ్రద్ధ, సంభాషణ, సహచర్యం కొరతగా మారుతోంది. ఇది మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఒంటరితనం, నిరాశ వంటి సమస్యలు పెరుగుతున్నాయన్న ఆందోళన ఉంది. వృద్ధాశ్రమాల పెరుగుదల మరో ముఖ్య సంకేతం. కొందరికి అవి అవసరమైన ప్రత్యామ్నాయాలు కావచ్చు. కానీ కుటుంబాల్లో సంరక్షణ తగ్గుతోందన్న భావన కూడా కలుగుతోంది. వృద్ధుల సంరక్షణను కేవలం సంస్థల బాధ్యతగా చూడలేం. అది కుటుంబం, సమాజం కలసి తీసుకోవాల్సిన బాధ్యత.*

*ఇది పూర్తిగా ప్రతికూల దృశ్యమేనని అనుకోవడం సరైంది కాదు. చాలా కుటుంబాలు ఇప్పటికీ వృద్ధుల సంరక్షణను తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నాయి. ఆరోగ్య బీమా, వైద్య సదుపాయాలు, ఆర్థిక భద్రత వంటి అంశాల్లో మెరుగుదల కూడా కనిపిస్తోంది. కానీ భావోద్వేగ మద్దతు తగ్గకూడదు. ప్రభుత్వ విధానాలు కూడా కీలకం. వృద్ధుల సంక్షేమ పథకాలు, ఆరోగ్య సేవలు, సామాజిక భద్రతా చర్యలు అవసరం. వృద్ధులకు అనుకూల వాతావరణం కల్పించే సామాజిక కార్యక్రమాలు పెరగాలి. సమాజంలో గౌరవం, సహనం, కృతజ్ఞత వంటి విలువలు బలపడాలి. మొత్తంగా వృద్ధుల సంరక్షణ ఒక కుటుంబ విలువ. ఆధునిక జీవనశైలిలో మార్పులు వచ్చినా, అనుబంధాలు కోల్పోవద్దు. వృద్ధుల అనుభవం సమాజానికి ఆస్తి. వారి సంరక్షణను బాధ్యతగా కాకుండా కృతజ్ఞతగా చూడాలి. కుటుంబాలు, సమాజం, ప్రభుత్వం కలిసి ముందుకు సాగితేనే వృద్ధుల జీవితం గౌరవప్రదంగా ఉంటుంది.*

# మిస్టరీగా మారిన 38 మంది మావోయిస్టుల ఆచూకీ

**'వాంటెడ్' జాబితా నుంచి 38 మంది తొలగింపు.**
**సంఖ్య 55 నుంచి 11కి పడిపోవడం చర్చనీయాంశం.**
**సమాచారం లభించలేదని డీజీపీ వివరణ.**
**కుటుంబాల్లో ఆందోళన, ఆచూకీ కోసం ఎదురుచూపులు.**

**జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 27:**





దశాబ్దాల క్రితం నమ్మిన సిద్ధాంతం కోసం అడవిబాట పట్టిన 38 మంది మావోయిస్టుల పేర్లను తెలంగాణ పోలీసులు తమ 'వాంటెడ్' జాబితా నుంచి తొలగించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వారు ప్రస్తుతం బతికే ఉన్నారా, లేక కాలగర్భంలో కలిసిపోయారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామం తమ వారు ఒకరోజు తిరిగి వస్తారనే ఆశతో ఉన్న కుటుంబాల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. గత ఏడాది వరకు తెలంగాణకు చెందిన 55 మంది మావోయిస్టులు అడవుల్లో క్రియాశీలకంగా ఉన్నారని పోలీసులు వెల్లడించగా, తాజాగా ఆ సంఖ్యను కేవలం 11కి తగ్గించారు. ఈ విషయంపై రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పందిస్తూ ఇటీవల లొంగిపోయిన అగ్రనేతలను విచారించినప్పటికీ ఈ 38 మంది గురించి స్పష్టమైన సమాచారం లభించలేదని తెలిపారు. వారు చాలాకాలం క్రితమే పార్టీని వీడి ఉండవచ్చని లేదా మారుపేర్లతో ఎక్కడో రహస్యంగా జీవిస్తూ ఉండవచ్చని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అందుకే వారిని జాబితా నుంచి తొలగించినట్లు స్పష్టం చేశారు. అయితే మాజీ మావోయిస్టు నేత జంపన్న వాదన భిన్నంగా ఉంది. అడవుల్లో అనారోగ్యం, అంతర్గత విభేదాలు లేదా ఎదురుకాల్పుల్లో మరణాలు చోటుచేసుకున్నా అవి బహిరంగంగా బయటపడకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. దీంతో ఈ 38 మంది పరిస్థితిపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. అధికారికంగా ఎలాంటి ఆధారాలు బయటకు రాకపోవడంతో స్పష్టత లేకుండానే ఈ నిర్ణయం తీసుకున్నారా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దేవరకొండ సత్యనారాయణ అలియాస్ బుక్క సత్తన్న, కొల్లు శ్రీనివాసరెడ్డి, రంగు అరుణ, కాశబోయిన స్వరూప తదితరుల కుటుంబ సభ్యులు తమ వారి ఆచూకీ కోసం పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారు. ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి ఈ తాజా పరిణామం మరింత అనిశ్చితిని కలిగిస్తోంది. ప్రభుత్వం, పోలీసులు స్పష్టమైన సమాచారం అందించి కుటుంబాల ఆందోళన తొలగించాలని వారు కోరుతున్నారు. ఈ అంశంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

# పాక్‌ఆఫ్ఘన్ సరిహద్దులో ఉద్రిక్తతలు ఉధృతం

**వైమానిక దాడులు, ప్రతిదాడులతో పరిస్థితి ఆందోళనకరం.**
**మృతుల సంఖ్యపై ఇరుపక్షాల విభిన్న వాదనలు.**
**దురంద్ లైన్ వెంబడి ఘర్షణలు కొనసాగనున్న సూచనలు.**

**జనం వాయిస్, ఇస్లామాబాద్, ఫిబ్రవరి 27:**



పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య పరిస్థితులు తీవ్రరూపు దాల్చాయి. ఆఫ్ఘన్‌లోని ప్రధాన నగరాలపై పాకిస్థాన్ సైన్యం వైమానిక దాడులు నిర్వహించగా, తాలిబన్లు ప్రతీకార చర్యలకు సిద్ధమయ్యాయి. "ఇక మా ఓపిక నశించింది, ఇది బహిరంగ యుద్ధం" అని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ ప్రకటించడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. పాకిస్థాన్ సైన్యం కాబూల్, కంధహార్, పక్తియా ప్రాంతాల్లోని తాలిబన్ సైనిక స్థావరాలు, ప్రధాన కేంద్రాలు, ఆయుధ నిల్వ కేంద్రాలపై వైమానిక దాడులు చేపట్టినట్లు పాక్ వర్గాలు వెల్లడించాయి. ఈ దాడుల్లో 133 మంది తాలిబన్ యోధులు మరణించారని, 200 మందికి పైగా గాయపడ్డారని పేర్కొన్నారు. 27 పోస్టులను ధ్వంసం చేశామని కూడా ప్రకటించారు. అయితే పాకిస్థాన్ వాదనను తాలిబన్లు ఖండించాయి. తమవైపు ఎనిమిది మంది మాత్రమే మరణించారని, 13 మంది పౌరులు గాయపడ్డారని తెలిపాయి. ప్రతిదాడుల్లో 55 మంది పాక్ సైనికులు మరణించారని, 19 పోస్టులను స్వాధీనం చేసుకున్నామని తాలిబన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఇరుపక్షాలూ వెల్లడిస్తున్న సంఖ్యలను స్వతంత్రంగా ధృవీకరించే పరిస్థితి ప్రస్తుతం లేదు. దాడుల అనంతరం ఆత్మాహుతి దళాలను సిద్ధం చేసినట్లు ఆఫ్ఘన్ వర్గాలు పేర్కొన్నాయి. పేలుడు పదార్థాలతో సిద్ధంగా ఉన్న ప్రత్యేక బెటాలియన్ ఫోటోలను విడుదల చేశాయి. 2,600 కిలోమీటర్ల పొడవైన దురంద్ లైన్ వెంబడి తమ చర్యలు కొనసాగుతాయని తాలిబన్ అధికార ప్రతినిధి తెలిపారు. ఈ పరిణామాలపై అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆఫ్ఘనిస్తాన్-పాకిస్తాన్ ఘర్షణలు తీవ్రం

**వైమానిక దాడులు ప్రతిదాడులు.**
**ఆత్మాహుతి దళాల సిద్ధత.**
**చర్చలకు మార్గం వెతుకుతున్న కాబూల్.**

**జనం వాయిస్, కాబూల్, ఫిబ్రవరి 27:**

ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు యుద్ధ వాతావరణానికి దారి తీస్తున్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై పాకిస్తాన్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. దీనిని "బహిరంగ యుద్ధం"గా ప్రకటించిన పాకిస్తాన్ చర్యల నేపథ్యంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. దాడులకు ప్రతిస్పందనగా ఆఫ్ఘనిస్తాన్ ఆత్మాహుతి దాడులకు సిద్ధమవుతున్నట్లు స్థానిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రత్యేక ఆత్మాహుతి దళాన్ని సిద్ధం చేసినట్లు సమాచారం. బెల్టు బాంబులు, కారు బాంబులతో కీలక లక్ష్యాలపై దాడులు చేయనున్నట్లు తాలిబాన్ వర్గాలు పేర్కొన్నాయి. దురంద్ రేఖ సమీపంలోని పక్తియా, పక్తికా, ఖోస్ట్ ప్రాంతాల్లో తమ సైన్యం ప్రతిదాడులు చేపట్టిందని తాలిబాన్ నేత హమ్దుల్లా ఫిత్రాత్ తెలిపారు. ఇక ఆఫ్ఘనిస్తాన్ రక్షణశాఖ ప్రకారం ఇస్లామాబాద్, అబోటాబాద్, నౌషెరా, జమ్రుద్ ప్రాంతాలపై ప్రతీకార దాడులు చేసినట్లు వెల్లడించింది. పాకిస్తాన్ దాడుల్లో 133 మంది తాలిబాన్ యోధులు మరణించారని, 200 మందికిపైగా గాయపడ్డారని పాక్ ప్రకటించింది. అయితే తమ ప్రతిదాడుల్లో 55 మంది పాకిస్తాన్ సైనికులు మృతి చెందారని, 19 సైనిక పోస్టులను స్వాధీనం చేసుకున్నామని ఆఫ్ఘన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ సంఖ్యలను



స్వతంత్రంగా ధృవీకరించడం సాధ్యం కాలేదు. సైనిక స్థావరాలతో పాటు సాధారణ ప్రాంతాలు కూడా లక్ష్యంగా మారుతున్నాయని సమాచారం. ఇప్పటికే 22 సైనిక శిబిరాలపై దాడులు జరిగాయని వర్గాలు చెబుతున్నాయి. ఉద్రిక్త పరిస్థితుల్లోనూ పాకిస్తాన్‌తో చర్చలకు మార్గం వెతుకుతున్నట్లు ఆఫ్ఘనిస్తాన్ సంకేతాలు ఇస్తోంది. అయితే నేలమీద పరిస్థితులు మాత్రం అత్యంత ఆందోళనకరంగా మారాయి.

# సినలోవా కార్టెల్ నేతలపై అమెరికా భారీ నజరానా

**ఇద్దరు అన్నదమ్ములను పట్టిస్తే కోట్ల రూపాయల బహుమతి.**
**నార్కో ఉగ్రవాద కేసులు నమోదు.**
**సరిహద్దు ప్రాంతాల్లో ముఠాల మధ్య ఘర్షణలు.**

**జనం వాయిస్, శాన్ డియాగో, ఫిబ్రవరి 27:**



అమెరికా ప్రభుత్వం మెక్సికోకు చెందిన సినలోవా మాదకద్రవ్య కార్టెల్‌ను నడిపిస్తున్న ఇద్దరు అన్నదమ్ములను పట్టించే వారికి భారీ నజరానా ప్రకటించింది. ఒక్కొక్కరిపై ఐదు మిలియన్ డాలర్ల చొప్పున మొత్తం పది మిలియన్ డాలర్ల బహుమతిని ప్రకటించినట్లు వెల్లడించింది. సినలోవా డ్రగ్ ముఠాకు చెందిన 42 ఏళ్ల రీని అర్జేట్ గార్సియా, 52 ఏళ్ల ఆల్ఫాన్సో అర్జేట్ గార్సియా ఈ జాబితాలో ఉన్నారు. రీని అర్జేట్‌ను "లా రాణా" అని, ఆల్ఫాన్సోను "అచిలిస్" అని పిలుస్తారు. శాన్ డియాగో ప్రాంతంలో జరుగుతున్న మాదకద్రవ్య నేరాల్లో వీరి పాత్ర ఉన్నట్లు అమెరికా వర్గాలు పేర్కొన్నాయి. వీరిపై నార్కో ఉగ్రవాదానికి సంబంధించిన కేసులు నమోదయ్యాయి. కాలిఫోర్నియామెక్సికో సరిహద్దు ప్రాంతాల్లో సినలోవా, జాలిస్కో ముఠాల మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఇటీవల జాలిస్కో నూతన తరం కార్టెల్‌కు చెందిన ప్రముఖ నేత ఎల్ మెంచోను మెక్సికో సైన్యం హతమార్చినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి.

### జమ్మికుంట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను సన్మానించిన

# ఆర్యవైశ్య యువజన సంఘం

**జనం వాయిస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ మరియు కౌన్సిలర్లకు ఘన సన్మాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక రాధాకృష్ణ కళ్యాణ మండపంలో నిర్వహించబడింది. యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్ మరియు హుజూరాబాద్ నియోజకవర్గ యూత్ నాయకుడు దేవునూరి వినయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుగా గెలిచిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు చందా రాజు, బచ్చు మాధవి శివశంకర్‌తో పాటు ఇతర కౌన్సిలర్లు దిడ్డి రామ్, చింతల శ్రీనివాస్, కొలుగూరి సురేష్, గుర్రం కావ్య పరశురామ్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంఘం ప్రతినిధులు ప్రజల ఆశలను నెరవేర్చేలా సేవ చేయాలని, పట్టణ



అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు అయిత మహేష్, లెంక్కలపెల్లి శరత్ కుమార్, యంసాని సురేష్, భూపతి సంతోష్ యాద శ్రీధర్ తదితరులు మరియు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఐఎన్‌టీఎస్‌ఓలో శ్రీ కాకతీయ విద్యార్థుల ప్రభంజనం

**జనం వాయిస్, హుజురాబాద్:**




హుజురాబాద్ పట్టణంలోని శ్రీ కాకతీయ పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టీఎస్‌ఓ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారు. శ్రీ చైతన్య కరిక్యులం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పాఠశాల విద్యార్థులు అనేక విభాగాల్లో బహుమతులు సాధించి ప్రభంజనం సృష్టించారు. రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతిని పిట్ట రిషేంద్ర చౌహాన్ గెలుచుకోగా, రెండో బహుమతులను కె. తరుణిక, బింగి అక్షర సాధించారు. మూడో బహుమతులను మాట్లా అయాన్స్, రిషిక్ రెడ్డి, భరత సాత్విక అందుకున్నారు. నాలుగో బహుమతులను విజువల్, వర్షకేశ్వరావు, సహర్ష్ రెడ్డి, దాసరి చరణ్య, పి. తేజస్విని సాధించారు. అదనంగా 54 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు, 12 మంది స్పెషల్ ప్రైజులు, 93 మంది గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లా సందీప్ కుమార్ మాట్లాడుతూ, తమ విద్యార్థులు విద్యలోనే కాకుండా పోటీ పరీక్షల్లోనూ సత్తా చాటుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాడు శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం మధుసూదన్ రెడ్డి, కోఆర్డినేటర్లు రాంబాబు, విజయలక్ష్మి, డీన్ శ్రీనివాస్, ప్రైమరీ ఇన్‌చార్జ్ రజితతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల ఈ విజయం పాఠశాలకు మరింత గౌరవం తీసుకువచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## హుజురాబాద్ ఎంఈఓ గా విడపు శ్రీనివాస్ పదవీ బాధ్యతల స్వీకరణ

**జనం వాయిస్,హుజురాబాద్:**

హుజురాబాద్ మండల నూతన విద్యాధికారిగా విడపు శ్రీనివాస్ ఎంఆర్సి భవనంలో శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఎంఈఓ గా పనిచేసిన భూపతి శ్రీనివాస్ స్థానంలో ప్రభుత్వం సిర్సపల్లి గెజిటెడ్ హెచ్‌ఎం గా పనిచేస్తున్న విడపు శ్రీనివాసును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలో విద్యాభివృద్ధి కోసం అందరినీ సమన్వయం చేస్తూ కృషి చేస్తానని అన్నారు. విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. మండలంలో ఉత్తీర్ణత శాతం పెరగడానికి అందరి సహకారం తీసుకుంటానని ఆయన అన్నారు. ఆయన పదవి బాధ్యతలు స్వీకరించడం పట్ల భూపతి శ్రీనివాస్, కేతిరి నరసింహారెడ్డి, కే శ్రీనివాస్ రెడ్డి, కట్టా రవీంద్ర చారి, మండలంలోని ఉపాధ్యాయ సంఘం నాయకులు పి. ఆదర్శన్ రెడ్డి, టీ. మాధవరావు భాగ్యరేఖ, ఈశ్వర్ రెడ్డి, రాజేందర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, కైరునిసా బేగం, ప్రదీప్, తిరుమల, అనురాధ, సంజీవరెడ్డి, చిరంజీవి,పరాంకుశం వెంకటేశ్వర స్వామి, పి ఆర్ శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరెన్ సంజీవరెడ్డి, నాయకులు పా రెడ్డి రవీందర్ రెడ్డి, బద్దుల రాజ్ కుమార్, కామని రవీందర్, పి కిరణ్ కుమార్,మాడిశెట్టి ప్రసాద్, పిల్లల సతీష్, తిరుపతి యాదవ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఆత్మీయులు తదితరులు పాల్గొని అభినందించారు.



## 26వ వార్డ్ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య-నరసింహారెడ్డి దంపతులకు బీసీ జేఏసీ హుజురాబాద్ ఆధ్వర్యంలో దంపతులకు ఘన సన్మానం




**జనం వాయిస్, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 26వ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన కేసిరెడ్డి లావణ్య-నరసింహారెడ్డి దంపతులను బీసీ జేఏసీ హుజురాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ..కేసిరెడ్డి దంపతులు హ్యాట్రిక్ విజయాన్ని అధిగమించి వరసగా నాలుగవసారి కౌన్సిలర్ గా ఘన విజయాన్ని సాధించి హుజురాబాద్ లో చరిత్రను సృష్టించడంతోపాటు 26వ వార్డ్ ప్రజల హృదయములో సుస్థిర స్థానాన్ని దక్కించుకోవడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. తాము ఇంతకుముందు సాధించిన అభివృద్ధికితోడుగా వార్డులోని ప్రజలందరికీ తోడు నీడగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారంతోపాటు వార్డ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరినారు. అంతే కాకుండా తమ సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి పునాదిగా ఉండే విధంగా పనిచేస్తూ ఒక ఉత్తమమైన కౌన్సిలర్ గాఎదిగి 26వ వార్డు ప్రజలతో పాటు హుజురాబాద్ పట్టణ ప్రజల మనసును దోచుకోవాలని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శిఇప్పకాయల సాగర్, ఉప సర్పంచుల ఫోరం హుజురాబాద్ మండలం కన్వీనర్ వన్నాల శివాజీ, చీకట్ల సమ్మయ్య, బొడ్డు అయిలయ్య, తిరునగరి రమేష్, మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ప్రధాన రోడ్డు కు సెంట్రల్ లైటింగ్ సౌకర్యం కల్పించాలి.

- స్వాగత కమాన్ ను రోడ్డు లెవెల్ ఉండే విధంగా పరిధి పెంచాలి.
- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్.

**జనం వాయిస్, గోదావరిఖని:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ ప్రధాన రోడ్డు కు నూతనంగా సెంట్రల్ లైటింగ్ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా రోడ్డు వెడల్పు పెరిగినందున స్వాగత కమాన్ పరిధి పెంచే విధంగా సింగరేణి యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ ప్రధాన రోడ్డు లో ఉన్న స్వాగత కమాన్ వద్ద





ఆయన డివిజన్ ప్రజలతో కలిసి రోడ్డు ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జనగామ ప్రధాన రోడ్డు శిథిలావస్థలో ఉంటే సింగరేణి యాజమాన్యం ప్రభావిత డివిజన్ పేరుతో సి.ఎస్.ఆర్ నిధులతో కొత్తగా రోడ్డు వేసి పూర్తి చేసినందుకు సింగరేణి యాజమాన్యం కు జనగామ డివిజన్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన అన్నారు. ప్రధాన రోడ్డు పూర్తి ఐనందున రాత్రి పూట ఈ రోడ్డు పై వెళ్ళే వాహన దారులు, ప్రజలు లైటింగ్ సౌకర్యం లేక చీకటి వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గురువారం రాత్రి పూట ఇట్టి రోడ్డు పై లారీ మరియు టూ వీలర్ వాహనం వెళుతుండగా అధిక వేగం మరియు చీకటి వల్ల ఒక దాని కొకటి దగ్గర రావడం తో తృటిలో ప్రమాదం తప్పిందని డివిజన్ ప్రజలు తెలిపారని ఆయన అన్నారు. కనుక సెంట్రల్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రోడ్డు వెడల్పు పెరిగినందున స్వాగత కమాన్ ను పరిధి పెంచాలని ఆయన సింగరేణి యాజమాన్యానికి మరియు మున్సిపల్ కార్పొరేషన్ కు ఒక ప్రకటన లో కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ డివిజన్ ముఖ్యులు గుండబోయిన పృథ్వీరాజ్, గోలివాడ రాజబాబు, డాక్టర్ చక్రపాణి తదితరులు ఉన్నారు.

## సి.ఎం.పి.ఎఫ్ కమీషనర్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి నాయకులు.

**జనం వాయిస్, గోదావరిఖని:**

గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సి.ఎం.పి.ఎఫ్) కమీషనర్ హరిపచౌరి ఈ నెల 28 న పదవి విరమణ చేస్తున్న సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆద్వర్యంలో శుక్రవారం గోదావరిఖని సి.ఎం.పి.ఎఫ్ ఆఫీస్ ఆవరణలో జరిగిన రిటైర్మెంట్ ఫంక్షన్ కార్యక్రమంలో కమిషనర్ దంపతులకు నాయకులు పూల బోకే అందించి శాలువా కప్పి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కమీషనర్ హరిపచౌరి సింగరేణి కార్మికులకు చేసిన సేవలను కొనియాడుతూ వారి శేష జీవితం ఆనందంగా ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, అర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, నాయకులు అన్నారావు, గంగాధర్, ఎం.ఎ.గౌస్, ఎజ్జ రాజయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు.

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్.

**జనం వాయిస్, పెద్దపల్లి, ఫిబ్రవరి-27:**

సీఎం కప్ 2026 రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా



నుంచి వెళ్లిన 22 మంది విద్యార్థులు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 10 కంచు పతకాలు గెలుచుకున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, పేట ప్రెసిడెంట్ సురేందర్, పేట రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభరాణి, ఆర్చరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్, వివిధ క్రీడల కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలి.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**జనం వాయిస్, పెద్దపల్లి, ఫిబ్రవరి-27:**

కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత శాఖకు బదలాయించామని, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని అన్నారు. అండర్ పాస్ పనులు నెల రోజుల లోపు పూర్తి చేయాలని, ఆర్.ఓ.బి పూర్తయ్యే లోపు అప్రోచ్ రోడ్డును కూడా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని రైల్వే శాఖ అధికారులను, ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్ &బీ భావ్ సింగ్,పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల కు కుట్టుమిషన్లు పంపిణీ

## - ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ చేతుల మీదుగా కుట్టు మిషన్ పంపిణీ.




**జనం వాయిస్, గోదావరిఖని టౌన్:**

రామగుండం ఆర్ జీవన్ సింగరేణి ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న. కాంట్రాక్ట్ మహిళా కార్మికుల కు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ మహిళా కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం మహిళల కు శుక్రవారం రోజున ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాగూర్ స్వయంగా వెళ్లి వారి చేతుల మీదగా మహిళా కాంట్రాక్ట్ కార్మికుల కు కుట్టు మిషన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మహిళా కాంట్రాక్ట్ కార్మికుల సంతోషం వ్యక్తం చేశారు.

# మహిళా సమాజ చైతన్యంతోనే భారత సమాజ అభివృద్ధి

## మహిళా న్యాయవాదుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

**ఒక సమాజం యొక్క పురోగతిని మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి నేను కొలుస్తాను.“....డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్**




జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు రాజ్యాంగ రక్షణలు ఉన్నప్పటికీ పాలనలో ప్రతీకాత్మక భాగస్వామ్యాన్ని ఎదుర్కొంటున్నారు. నిర్ణయం తీసుకోవడంలో వారి నిజమైన ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది, ఫలితంగా భద్రత, విద్య, సాధికారత మరియు ఉపాధి గురించి కొనసాగుతున్న ఆందోళనలు తలెత్తుతున్నాయి. “ఆజాదీ కా అమృత్ మహోత్సవ్“ వేడుక తర్వాత కూడా, మహిళలు ఇప్పటికీ అణచివేత, పేదరికం మరియు వివక్షను భరిస్తున్నారు. ఇటీవలి ఎన్ సి ఆర్ బి డేటా మహిళలపై నేరాల పెరుగుదలను ఎత్తి చూపుతుంది. ఇది మతపరమైన పితృస్వామ్యం మరియు కుల వ్యవస్థ ద్వారా తీవ్రతరం చేయబడింది. చాలా మంది మహిళలు ఈ అణచివేత నిర్మాణాలను అంతర్గతీకరించారు, పురోగతిని మరింత అడ్డుకున్నారు. మహిళా రిజర్వేషన్ చట్టం 2023 ఒక మైలురాయి అయినప్పటికీ అణగారిన మహిళలను పట్టించుకోలేదు. శాసనసభల్లో వారికి కోటా నిరాకరించింది. తత్ఫలితంగా చారిత్రక సంస్కరణలు ఉన్నప్పటికీ దోపిడీ, అణచివేత కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రజాస్వామ్యం, పౌర హక్కులు, స్వేచ్ఛ, విద్య మరియు న్యాయాన్ని కాపాడవలసిన అవసరం న్యాయవాద వ్యవస్థపై ఉంది.

గౌతమ బుద్ధుడు, మహా ప్రజాపతి గౌతమి, యశోదర, సామ్రాట్ అశోక, మహాత్మా బసవన్న, వేమారెడ్డి, అక్కమహాదేవి, చత్రపతి శివాజీ మహారాజ్, మాత జిజాభాయి, వీరాంగని జలకరి భాయి, చత్రపతి సాహు మహారాజ్, మాత రమాబాయి, బిర్సా ముండా, సేవాలాల్ గురునానక్, కొమరం భీమ్, నారాయణ గురు, అయ్యాంకాళీ, పండిత అయోతిదాస్, సంత రవిదాస్, సర్వాయి పాపన్న గౌడ్, పండగ సాయన్న, దొడ్డి కొమరయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్క, పూలన్ దేవి, భాగ్యరెడ్డి వర్మ, గుర్రం జాషువా, మారోజు వీరన్న, మాన్యవర్ కాన్షీరామ్ లాంటి వారితో పాటు ఇతర బహుజన మహనీయులు వారి వారి వ్యూహాల్లో అణగారిన ప్రజల విముక్తి కోసం త్యాగపూరిత పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించి పెట్టారు.

జోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పెరియార్, సావిత్రిబాయి పూలే, ఫాతిమా షేక్ లాంటి సామాజిక సంస్కర్తలు మహిళల పురోగతికి విద్య మరియు సాంస్కృతిక విముక్తిని నొక్కి చెప్పారు. అయితే మహిళా విముక్తి గురించి వారి దార్శనికత నెరవేరలేదు. ఈ సవాలును గుర్తించి ఐఎల్‌పిఎ మహిళల విముక్తి మరియు సాధికారత కోసం “మహిళా న్యాయవాదుల సమావేశం“ నిర్వహిస్తోంది.

జ్ఞానం లేకపోవడం మానవత్వాన్ని తగ్గిస్తుంది మరియు భవిష్యత్ తరాలకు విద్యను అందించడానికి మరియు న్యాయమైన సమాజాన్ని సృష్టించడానికి మహిళలకు విద్యను అందించడం కీలకం ...మహాత్మా జ్యోతిరావు పూలే

ఇట్టి సమస్యలపై అవగాహనతో ఫిబ్రవరి 28న ఉ. 9.00 గం. నుండి సా. 6.00 గం. వరకు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ శాఖ ఆద్వర్యంలో హైద్రాబాద్ లోని ఖైరతాబాద్ ఇండియన్ ఇంజనీర్స్ భవన్ (మోక్షగుండం విశ్వేశ్వరయ్య హాల్) లో మహిళా న్యాయవాదుల తెలంగాణ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తుంది. మహిళలు న్యాయ వ్యవస్థలో రాణిస్తునపటికీ వివక్షను ఎదుర్కొంటున్నారని, ఐక్యతతో ఆ వివక్షను ఎదుర్కొని సమాన అవకాశాలను పొందాలని ప్రధాన లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుంది.

ఇట్టి మహిళా న్యాయవాదుల సదస్సుకు ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, విశిష్ట అతిథులుగా జస్టిస్ ఇ తిరుమలదేవి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షురాలు సుజాత చౌదంటే హాజరై సందేశాలను ఇస్తారు.

భారతీయ న్యాయ వ్యవస్థ దాని పితృస్వామ్య స్వభావం మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రాసిక్యూటర్లు వారి వృత్తిపరమైన అభివృద్ధి పరిష్కారాలలో ఎదుర్కొంటున్న సమస్యలు అనే అంశంపై హై కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ జి రాధారాణి సందేశం ఇస్తారు.

న్యాయ రక్షకులను రక్షించండి, మహిళా న్యాయవాదులపై ప్రత్యేక దృష్టి సారించి న్యాయవాదుల రక్షణ చట్టం యొక్క రాజ్యాంగ అవసరం అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ న్యాయవాది ఆర్ గంగాభవాని ప్రసంగిస్తారు.

ఉన్నత న్యాయస్థానాలలో మహిళా న్యాయమూర్తులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు పదవీకాల స్థానాలతో సహా జనాభా దామాషా రిజర్వేషన్లను అమలు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం, బార్ కౌన్సిల్‌లు బార్ అసోసియేషన్ల ఎన్నికలలో మహిళా వాటాలో బహుజన కోటా తగిన ప్రాతినిధ్యం అనే అంశంపై ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ రిటైర్డ్ అధికారి పి సత్యనారాయణ మూర్తి సందేశం ఇస్తారు.

దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర స్థాయి మహిళా న్యాయవాదుల సదస్సు నిర్వహించి మహిళా సమస్యలతో పాటు మహిళా న్యాయవాదుల సమస్యలు, అవకాశాలపై చర్చించే ప్రాముఖ్యత కలిగిన సదస్సుకు మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తుంది.

**టి లక్ష్మీదేవి**
**ఐ ఎల్ పి ఎ**
**మహిళా విభాగం**
**రాష్ట్ర అధ్యక్షురాలు**
**9704935427**



# మున్సిపల్ విజేతలకు అభినందనలు తెలిపిన కిషన్ రెడ్డి

## కోహీర్, జహీరాబాద్, సంగారెడ్డి విజేతలతో భేటీ.
## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచన.
## అందుబాటులో ఉండాలని పిలుపు.



జనం వాయిస్, హైదరాబాద్, ఫిబ్రవరి 27:

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కోహీర్, జహీరాబాద్, సంగారెడ్డి మున్సిపాలిటీల నుంచి విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించిన కిషన్ రెడ్డి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ ప్రతిష్ఠను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇక విబి జి రామ్ జీ (గ్రామీణ) బిల్లు.

**జనం వాయిస్, డెస్క్:**

వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా సుస్థిరమైన వృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుక వచ్చిన బిల్లు “వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజగార్ అండ్ అజవిక మోషన్ (గ్రామీణ) బిల్లు 2025 . డిసెంబర్ 21 న రాష్ట్రపతి ఈ బిల్లుకు ఆమోదముద్ర వేశారు . ఫిబ్రవరి వరకు అన్ని రాష్ట్రాల్లో విషయం తెలిసేలా చేసి ఏప్రిల్ 1నుండి ఈ పథకం ప్రారంభం కానుంది.

పథకం లోని ముఖ్యాంశాలు చూసినట్లు అయితే గ్రామీణ ప్రాంతాల లోని కూలీలకు పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పని దినాలను పెంచడం జరిగింది . అదేవిధంగా వ్యవసాయం లో కూలీల కొరత కొరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంట నాటే సమయాలలో పని దినాలను 60 రోజుల పాటు ఆపి వ్యవసాయ పనులకు సహకరించడం . అదే విధంగా ఈ పథకం కింద జరిగే చేపట్టే పనులు , ప్రణాళిక , పర్యవేక్షణ అంతా కూడా గ్రామ పంచాయతీలు ద్వారానే జరుగుతుంది. ఈ పథకం ప్రధానంగా 4 రకాలుగా పనిచేస్తుంది.అవి

1) జల సంరక్షణ
2) గ్రామీణ మౌలిక వసతులు
3) జీవన ఉపాధి వసతులు
4) విపత్తుల నిర్వహణ

జల సంరక్షణ విభాగంలో చూసినట్లు ఐతే చెరువులు, కుంటలు జలయశాలను పునరుద్ధరించడం . వాటర్ షెడ్డుల అభివృద్ధి , చెక్ డ్యాంల నిర్మాణాలు వరదల వాన నీటి సంరక్షణ , బావుల తవ్వకం, సామాజిక భూముల పునరుద్ధరణ మరియు అడవుల పెంపకం.

ఇక గ్రామీణ మౌలిక వసతుల కల్పన విషయానికి వస్తే

పారిశుధ్యం లో భాగంగా సామాజిక కాంప్లెక్స్ ల నిర్మాణాలు , తడి పొడి చెత్త నిర్వహణ గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల నిర్మాణాలు, శ్మశాన వాటికలు నిర్మాణం.

విద్యా రంగానికి ప్రాముఖ్యత ఇచ్చి పాఠశాలలో కిచెన్ గదుల నిర్మాణాలు అదనపు తరగతి గదులు నిర్మాణం , ప్రహరీ గోడలు నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం మరియు క్రీడా మైదానాల వసతులు కల్పించడం.

పి ఎం ఎ వై కింద నూతన ఇండ్ల నిర్మాణం . జల జీవన్ మిషన్ కింద పనులు పునరుద్ధరించడం.

ఇక జీవన ఉపాధి కల్పనలో భాగంగా వ్యవసాయరంగానికి ఊతం ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత నిలువచేసేందుకు అవసరం అయ్యే నిల్వ కేంద్రాల ఏర్పాటు చేయడం. గౌడన్లు నిర్మించి కొనుగోలు లో రైతులు తమ గిట్టు బాటు ధర వచ్చినప్పుడు అమ్మేందుకు అవసరం అయ్యే కోల్డ్ స్టోరేజ్ ల నిర్మాణాలు చేపట్టడం.

పశుసంవర్ధక రంగానికి ఊతం ఇచ్చి పశువులు , మేకలు, గొర్రెలు, కోళ్ళ పెంపకం చేపట్టి గడ్డి మైదానాలు నిర్మించడం. మరియు చేపల పెంపకానికి ప్రాధాన్యం ఇచ్చి సరైన వసతులు కోసం యార్డులు నిర్మించడం. గ్రామీణ యువతకు ఉద్యోగాలు కల్పన లక్ష్యంగా చేసుకొని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం.

మరొక ముఖ్యమైన అంశం మహిళా స్వయం సహాయక సంఘాలకు నూతన భవనాలు నిర్మించి వారిని ప్రోత్సహించడం. ఇక విపత్తుల సమయాలలో సత్వర సహాయం జనానికి అందేలా ముందే కొన్ని సంరక్షణ చర్యలు చేపట్టడం. వాటిలో భాగంగా తుఫాను మరియు వరద షెల్టర్లు నిర్మించడం వరద మళ్లింపు కాలువలు చేపట్టి వరదలు నియంత్రించేలా చేయడం అడవులు మరియు అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు కొన్ని నివారణ మార్గాలు చేపట్టడం.

ఇంత ప్రాధాన్యం ఇచ్చిన ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం ఈసారి 95,692 కోట్ల భారీ నిధులను 2026 బి27 కాలానికి బడ్జెట్ లో కేటాయించారు. ఇతర రాష్ట్రాల్లో నిధుల పంపకాలలో 60:40 నిష్పతి చొప్పున పాటించి ఈశాన్య రాష్ట్రాలకు 90:10 చొప్పున నిధులను విడుదల చేస్తారు. అన్ని రంగాలలో మౌలిక వసతుల కల్పన కల్పించి భారతాన్ని నవ శకానికి ఊతం పోసి సుస్థిర మైన భారతదేశాన్ని నిర్మించడం ఎంతైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై చాలా బాధ్యత ఉంది.

**గోరుపాటి శంకర్**
**(రచయిత, జర్నలిస్టు)**
**ఏం ఎ తెలుగు ఉస్మానియా యూనివర్సిటీ అండ్ ఎం సి జై**



# క్రీడలు

## ఆకిబ్ నబీ: జమ్మూకశ్మీర్ బౌలర్‌పై గంగూలీ ప్రశంసలు



జమ్మూకశ్మీర్ బౌలర్ ఆకిబ్ నబీ తన అద్భుతమైన స్పీడ్ బౌలింగ్‌తో రనర్స్‌ను రఫాడిస్తూ క్రికెట్ ప్రస్థానంలో తన గుర్తింపును సృష్టించాడు. ప్రస్తుత రంజీ ట్రోఫీ సీజన్‌లో అతను ఇప్పటికే 60 వికెట్లు సాధించడం విశేషం. తాజాగా హుబ్లీలో కర్నాటకతో జరిగిన ఫైనల్స్‌లో, తొలి ఇన్నింగ్స్‌లోనే ఆకిబ్ నబీ అయిదు వికెట్లు తీయడం ద్వారా తన సామర్థ్యాన్ని చాటాడు. టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, ఆకిబ్ నబీ ప్రదర్శనను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో అతను భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉన్నదని తెలిపారు. గంగూలీ తన సోషల్ మీడియా అకౌంట్‌లో వ్యక్తపడి, కర్నాటకను తొలి ఇన్నింగ్స్‌లో ఆలౌట్ చేయడంలో నబీ కీలక పాత్ర పోషించాడని, జమ్మూకశ్మీర్ క్రికెట్ జట్టు తమ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిందని వివరించారు. ముఖ్యంగా, హుబ్లీలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో నాలుగో రోజున కర్నాటక 93.3 ఓవర్లలో 293 పరుగులకే ఆలౌటైపోయింది. గంగూలీ, ప్రదర్శనలో ప్రాణం, ఉత్సాహం ఉంటే జమ్మూకశ్మీర్ ఎలా ప్రపంచానికి సవాలు చేస్తుందో ఆకిబ్ నబీ ద్వారా స్పష్టమయిందని అభిప్రాయపడ్డారు. ఈ విజయంతో జమ్మూకశ్మీర్ క్రికెట్ ప్రాంతం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటింది.

## స్టంప్స్‌కు బంతి తగిలినా.. బెయిల్స్ కింద పడలేదు.. రంజీ ఫైనల్లో ఘటన..

రంజీ ట్రోఫీ ఫైనల్స్‌లో కర్నాటక మరియు జమ్మూకశ్మీర్ మధ్య ఘర్షణాత్మక పోరు కొనసాగుతుండగా, నాలుగో రోజు ఉత్కంఠభరితమైన సంఘటన చోటుచేసుకుంది. జమ్మూకశ్మీర్ రెండో ఇన్నింగ్స్ ఆడుతున్న సమయంలో ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ చేసిన బంతి స్టంప్స్‌కు తగిలింది, కానీ ఆశ్చర్యకరంగా బెయిల్స్ కిందపడలేదు. ఈ కారణంగా కంరాన్ ఇక్బాల్ ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించబడాడు. ఈ సందర్భం మ్యాచ్‌లో క్రికెట్ అభిమానులను కేవలం ఆశ్చర్యపెట్టడమే కాక, జట్టుల ఉత్సాహాన్ని మరింత పెంచింది. ఫస్ట్ ఇన్నింగ్స్ ఆధిక్యం ద్వారా జమ్మూకశ్మీర్ ఇప్పటికే 400 రన్ల పైగా ఆధిక్యంలో ఉంది, కాబట్టి రంజీ ట్రోఫీని తన ఖాతాలో వేసుకునే దిశలో ఉంది. ఈ ఘటన వీడియో రూపంలో కూడా పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో వైరల్ అయింది, క్రికెట్ ప్రేమికులలో చర్చలకు కారణమైంది. మొత్తం దృశ్యం చూస్తే, ఆటగాళ్ల ప్రదర్శన, రంజీ ఫైనల్స్ ఉత్కంఠ, మరియు రన్ల ఆధిక్యం కలిపి జమ్మూకశ్మీర్ విజయం దిశగా సులభంగా అడుగులు వేస్తుందని స్పష్టమవుతోంది.






## రెండో మ్యాచ్‌లోనూ భారత్ ఓటమి.. సిరీస్ ఆసీస్‌దే

మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా హోబర్ట్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మహిళా జట్లు రెండో మ్యాచ్‌లో తలపడ్డాయి. ఈ పోరులో ఆసీస్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలి వన్డేలోనూ గెలుపొందిన ఆసీస్ ఇప్పటికే మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను 2-0తో దక్కించుకుంది. భారత్ నిర్దేశించిన 252 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 36.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆసీస్ బ్యాటర్ జార్జియా వాల్ 82 బంతుల్లో 101 పరుగులు చేసి 13 ఫోర్లు, 1 సిక్స్‌తో సెంచరీతో చెలరేగింది. ఓపెనర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 80 పరుగుల అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును ముందుకు నడిపించింది. బెత్ మూనీ 31 పరుగులు చేసినా, కెప్టెన్ అలీసా హీలీ 6, సదర్లాండ్ 10 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచారు. ఆష్లీ గార్డ్‌నర్ 19ని, మెక్‌గ్రాత్ 0ని నాటౌట్‌గా నిలిచారు. భారత బౌలర్లలో కాష్వీ గౌతమ్ 2, దీప్తి శర్మ 2, క్రాంతి గౌడ్ 1 వికెట్ పడగొట్టారు. తనత తీరా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. గాయం తర్వాత రీఎంట్రీ ఇచ్చిన ప్రతీకా రావల్ 52 పరుగుల హాఫ్ సెంచరీతో మెరిసింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 54, స్మృతి మంధాన 31, రిచా ఘోష్ 22, కాష్వీ గౌతమ్ 25 పరుగులు చేశారు. జెమీమా రోడ్రిగ్స్ 11, దీప్తి శర్మ 1, అమన్‌జ్యోత్ 13 విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆష్లీ గార్డ్‌నర్ 2, సదర్లాండ్ 2, అలాన్ కింగ్ 2, మెగాన్ 1, కేరీ 1 వికెట్ పడగొట్టారు. ఈ ఫలితంతో ఆసీస్ మహిళా జట్టు సిరీస్ గెలుపులో ముందంజలో నిలిచింది, భారత్ జట్టు మరో మ్యాచ్‌లో ప్రదర్శన మెరుగుపరచక తప్పదు.

## టీమిండియాపై మరోసారి విషం చిమ్మిన ఆఫ్రిది

టీ20 వరల్డ్ కప్ రసవత్తరంగా సాగుతున్నప్పుడు, పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ ఆఫ్రిది భారత జట్టుపై మరొకసారి తీవ్ర విమర్శలు గుప్పించాడు. ఆఫ్రిది అభిప్రాయపడ్డాడు, "టీమిండియా సెమీఫైనల్‌లోకి చేరే అర్హతను ఇప్పటివరకు ప్రదర్శించలేదు. టోర్నీలో భారత్ కేవలం చిన్న జట్లపై మాత్రమే గెలిచింది. కాబట్టి అసలు విజయాలే సాధించలేదని చెప్పడం సరైనది." ఆఫ్రిది తన వ్యాఖ్యల్లో చెప్పారు, భారత్ దక్షిణాఫ్రికా వంటి బలమైన జట్లను ఎదుర్కొన్నప్పుడు పూర్తిగా తేలిపోయిందని. "అమెరికా జట్టుపై సూర్యకుమార్ యాదవ్ ఆడకపోతే పరిస్థితి మరోలా ఉండేది. పాక్‌తో మ్యాచ్‌లోనూ భారత్‌ది అదృష్టం సహాయంతో విజయం సాధించింది," అని ఆయన పేర్కొన్నారు. ఆఫ్రిది ఒకవైపు వెస్టిండీస్ జట్టును ప్రశంసిస్తూ, టోర్నీలో వారు అద్భుత ప్రదర్శన చూపినట్టే అన్నారు. సెమీఫైనల్‌కు చేరుకునే అర్హత కరేబియన్లకే 100 శాతం ఉందని స్పష్టం చేశారు. మరోవైపు, ఆఫ్రిది వ్యాఖ్యలపై సోషల్ మీడియా భారత అభిమానులు తీవ్రంగా స్పందిస్తున్నారు. వారు ఈ వ్యాఖ్యలను పాక్ జట్టు వైఫల్యాలను దాచుకోవడానికి, భారత్‌పై



అసూయతో మాట్లాడుతున్నందుకు విమర్శిస్తున్నారు. మొత్తం సందర్భంలో, ఆఫ్రిది వ్యాఖ్యల వల్ల భారత అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తుండగా, టోర్నీపై హీట్ కొనసాగుతోంది. భారత జట్టు, అయితే, తమ తీరును మరింత మెరుగుపరచి, తదుపరి మ్యాచ్‌లలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని అభిమానులు కోరుతున్నారు. ఈ అంశంపై క్రికెట్ విశ్లేషకులు కూడా, భారత జట్టు ప్రదర్శనను అంచనా వేస్తూ, టోర్నీలోని కీలక నిర్ణయాలను సమీక్షిస్తున్నారు. టీమిండియా తన వ్యూహాలను మరింత ప్రాబల్యంగా అమలు చేస్తే, ఆఫ్రిది విమర్శలను ఎదుర్కొని సత్తా చాటగలదని అంచనా వేస్తున్నారు.

## టీమిండియా కీలక పోరులో సత్తా చాటింది: సచిన్ టెండూల్కర్

టీ20 ప్రపంచకప్ సూపర్ 8లో జింబాబ్వేతో జరిగిన కీలక పోరులో టీమిండియా 72 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో జట్టు సెమీస్ ఆశలను సజీవంగా నిలుపుకుంది. మొదటి మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై ఓటమి ఎదుర్కొన్నప్పటికీ, ఈ విజయం భారత జట్టుకు అత్యంత ప్రాణపాయం. ఈ విజయంపై మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో టీమిండియా సత్తా



చాటింది. 256 పరుగుల భారీ స్కోరు చేసి అద్భుత ప్రదర్శన చూపింది. జింబాబ్వేపై అద్భుతంగా ఆడింది. జట్టుకు ఇదే రిథమ్ కొనసాగించాలి. ఈ టోర్నమెంట్‌లో చక్కటి ప్రదర్శన చూపిన జింబాబ్వేకు అభినందనలు" అని సచిన్ అన్నారు. లీగ్ స్టేజీని అజేయంగా ముగించిన టీమిండియా సూపర్ 8లో తొలి మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ జింబాబ్వేతో పోరులో పై చేయి సాధించి సెమీస్ ఆశలను సజీవంగా మార్చుకుంది. ఇప్పుడు ఆదివారం కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టే సెమీస్‌కు అర్హత సాధిస్తుంది. అభిమానులు జట్టును వెస్టిండీస్‌పై కూడా అద్భుత ప్రదర్శన చేసి సెమీస్‌కు దూసుకెళ్లాలని కోరుతున్నారు.

# గ్లామర్ ఉన్నప్పుడే జాగ్రత్త.. తమన్నా హెచ్చరిక



సినిమా రంగుల ప్రపంచం బయటికి ఎంతో ఆకర్షణీయంగా కనిపించినా, వెలుగుల వెనుక ఎన్నో సవాళ్లు దాగి ఉంటాయని హెచ్చరిస్తోంది ప్రముఖ కథానాయిక తమన్నా భాటియా. అందం, అభినయం మాత్రమే కాదు, ఆర్థిక క్రమశిక్షణ కూడా జీవితాన్ని నిలబెడుతుందని ఆమె స్పష్టంగా వెల్లడించింది. అవకాశాలు ఉన్నప్పుడే భవిష్యత్తు కోసం సిద్ధం కాకపోతే తర్వాత కష్టాలు తప్పవని చెప్పి సంచలన వ్యాఖ్యలు చేసింది.

ఇరవై ఏళ్లకు పైగా చిత్రరంగంలో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆమె ప్రయాణం సులభం కాదు. చిన్న వయసులోనే రంగప్రవేశం చేసి, క్రమంగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఎన్నో విజయాలు, కొన్ని పరాజయాలు ఎదురైనా తన స్థానం కోల్పోకుండా ముందుకు సాగింది. ఈ విజయాల వెనుక కేవలం గ్లామర్ లేదని, పక్కా ప్రణాళిక ఉందని ఆమె వెల్లడించింది. నటీనటుల జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఆదాయం ఎప్పుడు తగ్గిపోతుందో తెలియదని, అందుకే చేతిలో సంపాదన ఉన్నప్పుడే దూరదృష్టితో ఆలోచించాలని సూచించింది.

తన పదిహేనవ ఏట నుంచే ఆర్థిక వ్యవహారాలను కుటుంబం పర్యవేక్షించిందని, ముఖ్యంగా తన తండ్రి మార్గనిర్దేశం తనకు బలమైందని ఆమె తెలిపింది. సంపాదించిన ప్రతి రూపాయిని విలువైనదిగా భావించి, పొదుపు చేయడం, సరైన చోట పెట్టుబడి పెట్టడం నేర్పించారని చెప్పింది. ఇదే క్రమశిక్షణ తనను ఈరోజు ఆర్థికంగా బలంగా నిలబెట్టిందని పేర్కొంది. కళాకారుల కెరీర్ శాశ్వతం కాదని, అందుకే ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను సృష్టించుకోవాలని ఆమె సూచించింది.

సినిమాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని కేవలం దాచుకోకుండా, స్థిరాస్తి రంగం మరియు నగల వ్యాపారంలో పెట్టుబడిగా మళ్లించిందని తెలిపింది. ప్రస్తుతం స్వంతంగా నగల వ్యాపారం నిర్వహిస్తూ, ఇతర రంగాల్లోనూ అవకాశాలు అన్వేషిస్తోంది. గ్లామర్ ఉన్నప్పుడే జాగ్రత్త పడాలని, లేకపోతే తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని ఆమె సహచరులకు హెచ్చరించింది. ఆమె మాటల్లో ఆత్మవిశ్వాసం మాత్రమే కాదు, అనుభవం కూడా ప్రతిఫలించింది.

వృత్తిపరంగా కూడా ఆమె వేగం తగ్గలేదు. ఈ ఏడాది ఆమె పలు భారీ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి నటించిన "వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్" అనే చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతుండగా, అజయ్ దేవగణ్ మరియు సంజయ్ దత్లతో కలిసి "రేంజర్" చిత్రంలో కీలక పాత్ర పోషిస్తోంది. విభిన్న పాత్రలు ఎంచుకుంటూ తన ప్రతిభను మరోసారి చాటేందుకు సిద్ధమవుతోంది.

తమన్నా చెప్పిన మాటలు కేవలం చిత్రరంగానికే పరిమితం కావు. ప్రతి రంగంలో ఉన్నవారికీ అవి వర్తిస్తాయి. సంపాదన ఉన్నప్పుడు పొదుపు చేయడం, దూరదృష్టితో నిర్ణయాలు తీసుకోవడం, భవిష్యత్తు కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవడం ఎంత ముఖ్యమో ఆమె ప్రయాణం స్పష్టంగా తెలియజేస్తోంది. వెలుగుల మధ్య జీవించినా, నేలపై నిలబడే గుణమే నిజమైన విజయానికి కారణమని ఆమె ఉదాహరణ మరోసారి నిరూపిస్తోంది.

# సినిమా

## అఖిల్ 'లెనిన్'పై భాగ్యశ్రీ భారీ ఆశలు

సినిమా ప్రపంచంలో అడుగుపెట్టే ప్రతి నటికీ అందం, అభినయం ఉండటం సహజమే. కానీ విజయ శిఖరాన్ని చేరుకోవాలంటే వీటితో పాటు అదృష్టం కూడా తోడవ్వాలని చెబుతున్నారు సినీ విశ్లేషకులు. కొందరు తొలి చిత్రంతోనే అగ్రస్థానానికి చేరుకుంటే, మరికొందరు మంచి ప్రతిభ ఉన్నా సరైన అవకాశానికి నిరీక్షించాల్సి వస్తుంది. ప్రస్తుతం యువ నటి భాగ్యశ్రీ బోర్సే పరిస్థితి కూడా అలాంటిదేనని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

తన అందం, చిరునవ్వుతో కుర్రకారును ఆకట్టుకున్న ఆమె, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు పొందింది. సామాజిక మాధ్యమాల్లో విపరీతమైన ఆదరణ దక్కించుకున్నా, కెరీర్ పరంగా మాత్రం ఇప్పటివరకు ఘనవిజయం అందుకోలేకపోయింది. గ్లామర్ పరంగా ప్రశంసలు అందుకున్న ఈ భామకు, బలమైన కథతో కూడిన విజయమే ఇప్పుడు అత్యవసరంగా మారింది. అందుకే ప్రస్తుతం ఆమె ఆశలన్నీ ఒకే చిత్రంపై కేంద్రీకృతమయ్యాయి.




ఆ చిత్రం మరెవరో కాదు అఖిల్ అక్కినేని కథానాయకుడిగా నటిస్తున్న "లెనిన్". మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై పరిశ్రమలో మంచి అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రూపొందుతున్న ఈ భారీ ప్రాజెక్టు వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ పాత్రకు ప్రాధాన్యం ఎక్కువగా ఉండబోతుందని, ఆమె గ్లామర్‌కు తోడు నటనకూ మంచి అవకాశం లభించిందని చిత్రబృందం చెబుతోంది.

ఈ సినిమా విజయం అఖిల్‌కే కాకుండా భాగ్యశ్రీకి కూడా కీలకమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అఖిల్‌కు ఇది కెరీర్‌లో మలుపుతిప్పే అవకాశమైతే, భాగ్యశ్రీకి ఇది స్టార్ స్థాయికి తీసుకెళ్లే వేదికగా మారవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. సరైన కథ, భావోద్వేగాలు, సంగీతం కలిసొస్తే ఈ జోడీ వెండితెరపై మాయ చేయగలదని అభిమానులు ఆశిస్తున్నారు.

అందం, ప్రతిభ ఉన్నా సరైన సమయంలో సరైన విజయం రాకపోతే గుర్తింపు దక్కదనే నిజం చిత్రరంగంలో తరచూ వినిపిస్తుంది. అలాంటి పరిస్థితుల్లో భాగ్యశ్రీకి "లెనిన్" చిత్రం అదృష్టాన్ని తీసుకురావాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. ఈ వేసవిలో ఈ జోడీ ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి. విజయమే ఆమెకు ఎదురుచూస్తుందా లేదా అన్నది విడుదల తర్వాతే తేలనుంది.

# సోషల్ మీడియాలో రికార్డులు సృష్టిస్తున్న విజయ్‌రష్మిక ఫొటోలు..

టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండరష్మిక మందన్న మూడు ముళ్ల బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26 ఉదయం 10 గంటల 10 నిమిషాలకు సంప్రదాయబద్ధంగా వివాహం జరగగా, కుటుంబ సభ్యులు మరియు అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్లో హిందూ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా జరిగింది. పెళ్లి అనంతరం నూతన దంపతులు తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటూ సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేయడంతో అవి క్షణాల్లో వైరల్ అయ్యాయి.



రష్మిక తన సందేశంలో "నా భర్త విజయ్ దేవరకొండను పరిచయం చేస్తున్నాను" అంటూ భావోద్వేగంగా రాసుకొచ్చారు. విజయ్ తన జీవితంలో ఎంత ప్రత్యేకమో, నిజమైన ప్రేమ అంటే ఏమిటో చూపించిన వ్యక్తి ఆయనేనని పేర్కొన్నారు. తనలోని సానుకూలతను వెలికితీసిన వ్యక్తి విజయ్ అంటూ, ఆయన గురించి ఒక పుస్తకం రాయగలనని వ్యాఖ్యానించారు. మరోవైపు విజయ్ దేవరకొండ కూడా భావోద్వేగంగా స్పందిస్తూ "నా బెస్ట్ ఫ్రెండ్‌ను నా భార్యగా చేసుకున్నాను" అంటూ 26.02.2026 తేదీతో ప్రేమను వ్యక్తం చేశారు.

ఇద్దరూ షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో రికార్డు స్థాయిలో స్పందన అందుకున్నాయి. విజయ్ పోస్ట్‌కు కొన్ని గంటల్లోనే 13 మిలియన్‌కు పైగా వ్యూస్ రాగా, రష్మిక పోస్ట్‌కు 15 మిలియన్‌కు పైగా వ్యూస్ వచ్చినట్లు సమాచారం. మొత్తంగా 28 మిలియన్‌కు పైగా వ్యూస్ నమోదు కావడం విశేషం. భారతీయ సినీ ప్రముఖుల వివాహ పోస్టుల్లో ఇది అరుదైన రికార్డ్‌గా భావిస్తున్నారు.

మార్చి 4న హైదరాబాద్‌లో వీరి రిసెప్షన్ ఘనంగా జరగనుంది. ఇదిలా ఉండగా, ఈ జంట ప్రస్తుతం 'రణబాలి' అనే పీరియడ్ యాక్షన్ డ్రామాలో కలిసి నటిస్తున్నారు. వివాహం అనంతరం భార్యాభర్తలుగా కలిసి నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై కూడా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

## 'ఉస్తాద్ భగత్‌సింగ్'పై భారీ హైప్.. ఓటీటీ డీల్ ఏకంగా రూ.80 కోట్లా?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా అంటేనే అభిమానుల్లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంటుంది. ముఖ్యంగా గబ్బర్ సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు హరీష్ శంకర్తో మళ్లీ చేతులు కలపడంతో ఉస్తాద్ భగత్ సింగ్పై ప్రారంభం నుంచే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మార్చి 26, 2026న ప్రేక్షకుల ముందుకు రానుండగా, విడుదలకు ముందే వ్యాపార పరంగా రికార్డు స్థాయి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.

ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. పవన్ శైలికి తగ్గ మాస్ అంశాలు, భావోద్వేగ నాటకంతో హరీష్ శంకర్ కథను మలిచినట్లు సమాచారం. సంగీతాన్ని దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. గతంలో 'జల్సా', 'అత్తారింటికి దారేది', 'గబ్బర్ సింగ్' వంటి చిత్రాలకు ఆయన అందించిన ఆల్బమ్‌లు విశేష ఆదరణ పొందిన నేపథ్యంలో ఈసారి కూడా పాటలపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రచారంలో భాగంగా విడుదలైన 'ఆరా ఆఫ్ ఉస్తాద్' పాట సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతుండగా, 'దేఖ్‌లేంగే సాలా' పాటకూ మంచి స్పందన లభించింది. ఇంకా రెండు పాటలు విడుదల కావాల్సి ఉండగా, మార్చి రెండో వారంలో ట్రైలర్ విడుదలకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.




డిజిటల్ హక్కుల విషయంలో ఈ చిత్రం భారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రముఖ వేదిక నెట్‌ఫ్లిక్స్ సుమారు రూ.80 కోట్లకు ఓటీటీ హక్కులను సొంతం చేసుకున్నట్లు ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. పవన్ గత చిత్రం 'ఓజీ'కు ఓటీటీలో మంచి ఆదరణ లభించిన నేపథ్యంలో ఈ ఒప్పందం సులభంగా పూర్తైందని అంటున్నారు. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. థియేట్రికల్ వ్యాపార పరంగా కూడా చిత్రం మంచి మార్కెట్ సాధిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రాల వారీగా పంపిణీ హక్కులపై చర్చలు కొనసాగుతుండగా, విదేశీ హక్కుల వ్యవహారం కూడా తుదిదశకు చేరుకున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. విడుదలకు ముందే ఈ స్థాయి హైప్ సృష్టించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం నమోదు చేస్తుందో చూడాల్సి ఉంది.

## సూర్య కోసం పూరి జగన్నాథ్ 'వింటేజ్' స్టోరీ.. అధికారిక ప్రకటనకు రంగం సిద్ధం

టాలీవుడ్ మాస్ దర్శకుడు పూరి జగన్నాథ్, కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంబినేషన్‌లో సినిమా రాబోతోందనే వార్త సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దాదాపు పదేళ్లుగా అభిమానులు ఎదురుచూస్తున్న ఈ కలయిక ఇప్పుడు కార్యరూపం దాల్చే దశకు చేరిందని ఫిలిం నగర్ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం సూర్యకు పూరి ఒక స్టైలిష్, పవర్‌ఫుల్ యాక్షన్ కథను వినిపించగా, ఆయనకు కథ నచ్చి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. పూరి మార్క్ క్యారెక్టరైజేషన్, డైలాగ్ శైలి, వేగవంతమైన కథనం ఈ ప్రాజెక్ట్‌కు ప్రధాన బలాలుగా నిలవనున్నట్లు ప్రచారం సాగుతోంది.

వరుస పరాజయాల అనంతరం పూరి ప్రస్తుతం విజయ్ సేతుపతితో 'స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్' పేరుతో యాక్షన్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. ఆ చిత్రం నిర్మాణ దశలో ఉండగానే సూర్యతో కొత్త కథపై చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రి మూవీ మేకర్స్ నిర్మించే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. అధికారిక ప్రకటనకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా సూర్య ప్రస్తుతం 'సూర్య 46' చిత్రంతో బిజీగా ఉన్నారు. దీనికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఆ చిత్రం పూర్తయ్యాక లేదా మధ్యలోనే పూరి ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గతంలో వీరిద్దరి కలయికలో బిజినెస్ మ్యాన్ రూపొందాల్సి ఉన్నప్పటికీ, వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు మళ్లీ అంతటి శక్తివంతమైన కథతో ఈ కాంబో సెట్స్‌పైకి రానుందనే వార్త అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. అధికారిక ప్రకటన వెలువడితే ఈ ప్రాజెక్ట్‌పై ఉన్న అంచనాలు మరింత పెరగడం ఖాయం.




Printed, Published and Owned by **GATTU MAHESH,** Printed at **M R PUBLICATIONS,** # 6-3-1880, Vanasthalipuram, Rangareddy, Telangana, 500070, **EDITOR: GATTU MAHESH, DYNAMIC JANAMVOICE PUBLICATIONS, 2-80/A,** VILL: ADAVISRIRAMPUR, MANDAL: MUTHARAM, DIST: PEDDAPALLI, TELANGANA , 505184. **RNI NO: TGTEL/26/A0383,** CELL: 8008398069, MAIL ID: honeyassociatesmnt@gmail.com